# నిప్పోపాదుయగాక నాకేటిసిగ్గు?

## జొన్నలగడ్డ లలితాదేవి

అప్పుడే కాలేజీనించి వచ్చింది వినత. ఆమె వచ్చేసరికే గుమ్మంలో నిలబడి వుంది ఆమె తల్లి విశాలాక్షి.

"వచ్చావా? నీ కోసమే ఎదురు చూస్తున్నాను. మన సుభద్రమ్మగారి మొగుడు పోయాడట. చూసి వద్దాం రా!" అంది గబగబా.

ఆ మాట వినగానే ప్రాణం చివుక్కుమంది వినతకి. ఒకసారి ఆమె కళ్ళముందు సుభద్రమ్మ, ఆవిడ భర్త, ఆవిడ పిల్లలు అందరూ గిరగిరా తిరిగారు.

ఆమెకి అట్టే వయసు లేదు- పిల్లలు కూడా చిన్నవారు. ఇంకా చేతికందని వాళ్ళు. ఆమె భర్త రెక్కలే ఆ యింటికి ఆధారం. తనకి తెలిసినంతవరకూ వాళ్ళకి పెద్ద ఆస్తి పాస్తులు కూడా వున్నట్టు లేవు.

"మరి పాపం! వాళ్ళ యింటి పరిస్థితి ఎలా?" ఇలా దిగులుపడుతూనే తల్లి వెంట నడిచింది వినత- ఆ యిల్లు చేరేసరికి ఆమె అంచనాకి భిన్నంగా ఏమీలేదు. తల్లి- పిల్లలు అంతా గోలపెడు తున్నారు.

"తల్లీ! నీ కెంత కష్టం వచ్చిందే!" అంటూ విశాలాక్షి సుభద్రను పట్టుకుని ఏడ్చింది.

"అంతా నేను చేసుకున్న పాపం అక్కయ్యా! ఏ జన్మనో నవ్వుతూ చేశాను- ఈ జన్మలో ఏడుస్తూ అనుభవిస్తున్నాను. లేకపోతే ఆయన అర్థాంతరంగా గుండె నెప్పి వచ్చి పోవడం- మా బతుకులు ఇలా నాశనం అవడం" అంది ఏడుపుల మధ్య మూడు పదుల సుభద్ర.

"ఏం చేస్తాం? వూరుకొమ్మా! ఏది మన చేతిలో లేదు. ఆ పిల్లల్ని చూసుకుని ధైర్యం తెచ్చుకోవాలి!" అంటూ ఓదార్చింది విశాలాక్షి.

ఇలాగే అంతా ఏడుస్తున్నారు- ఓదారుస్తున్నారు వెడుతున్నారు.

వినత తల్లితో ఇంటికి వచ్చేసింది. మరో తొమ్మిది రోజులు గడిచాక-

పొద్దున్నే చీకటితో నే లేపింది విశాలాక్షి వినతని.

"వినతా! కాస్త ఈ పూటకి వంటా అదీ నువ్వు వెయ్యి- ఇవాళ పదో రోజు- ముఖం చూసి రావాలి" అంటూ గబగబా చెప్పింది.

"అంటే ఏమిటి?" అమాయకంగా అడిగింది.

"ఈ రోజుతో సుభద్ర పసుపు కుంకుమ సరి. అయినా అన్నీ నీకు వివరంగా చెప్పాలి." అంటూ విసుక్కుంది.

ఆ మాటతో చాలావరకూ వూహించేసింది వినత-

"ఈ రోజు జరిగేతంతు అంతా అమానుషంగా కనిపిస్తుందమ్మా నాకు. నువ్వు వెళ్ళకుండా వుంటే మంచిది."

"నువ్వు నోరుమూసుకో. అవన్నీ సాంప్రదాయం. పద్ధతులు. గాజులు, బొట్టూ అన్నీ తీయించాలి. అది తప్పదు."

తల్లి వెళ్ళే హడావుడిలో వుంది.

"భర్త పోయాడన్న బాధ కంటే ఆ పోయినప్పుడు అనుసరించే పద్ధతులకే దడిసిపోయి ప్రతి ఆడదీ సుమంగళిగా పోవాలనే కోరుకుంటుంది. అయితే అందరికీ ఆ కోరిక నెరవేరదు."

"జీవితాంతం తోడుగా నడవాల్సిన భర్త మధ్యలోనే చేయి వదిలి కనుమరుగైతే జీవితాంతం ఆ బాధ ఎలాగో తప్పదు. దాన్ని అలా వుంచి ఈ సాంప్రదాయాలంటూ చిన్నవారిపై రుద్దడం మంచిది కాదమ్మా! ఏదో తలపండిన వృద్ధురాలు ఏతంతువై ఏ మూలకూర్చున్నా ఏ రకంగా వున్నా ఇబ్బంది లేదు. పిల్లలు పెద్దవారవుతారు. ఏదో మూలవున్నా ఇంత తిండి పడేస్తారు. మరి చిన్న పిల్లల్ని పెట్టుకుని వారిని పైకి తీసుకు రావడానికి ఏదో ఉద్యోగం, సద్యోగం చూసుకోవలసిన సుభద్ర అలా మూల కూర్చోవడానికి వీలవుతుందా?" బయటకిరాక తప్పుతుందా? ఇలా బోసి ముఖం, గాజుల్లేని చేతులతో నలుగురి మధ్య తను భర్తృవిహీన అని గుర్తు తెచ్చుకుంటూ పని చేసుకుంటున్నా కుమిలి పోవాల్సిందేగా?"

"ఏదైనా నడతలో వుండాలి గాని- అది లేనివాళ్ళు, భర్త చాటున మాత్రం సాగించుకోరా వ్యవహారాలు? భర్త 24 గంటలూ కాపలా వుంటాడా, అలాంటి దుష్టబుద్ధి వున్నవాళ్ళకి."

ఇవన్నీ వినత ఆలోచనలే- ఒక్కటి పైకి అనలేదు- అంటె తల్లికి టైమయిందని తిట్టి పోస్తుంది. పెళ్ళీ పేరంటం కాని దానికి ఇన్ని ఆలోచనలా అని తిడుతుంది.

అందుకే జరిగేవన్నీ మౌనంగా చూస్తుండి పోయింది.

కాలచక్రం గిరగిరా తిరిగింది. వినత బి.కాం. ఫస్టుక్లాసులో ప్యాసయింది. తండ్రి పెళ్ళి చేస్తానన్నా వద్దని మొండికేసింది వినత.

బ్యాంకి పరీక్షలు రాసింది. అదృష్టం తన్నుకు వచ్చి ఆమెకి బ్యాంకులో జాబ్ దొరికింది. అదీ ఆ వూళ్ళో కాదు- మరో వూళ్ళో- మరో వూరుకాక పోయినా మరో వూరుకు వేయించుకోవాలనే అనుకుంది- అది వాళ్ళే చేసారు.

నెల కింతని ఖచ్చితంగా ఇంటికి డబ్బు పంపేది.

"దీని చెల్లెళ్ళకన్నా పెళ్ళి చేస్తే పోతుంది- దానికేదో దెయ్యం పట్టింది!" అని నిర్ణయించుకున్నారు తల్లీ దండ్రి విసుగ్గా.

ఆ మాటకి ఏం దడవలేదు వినత.

చేసుకోమనే రాసింది.

మరో మూడేళ్ళు గడిచాక తల్లీ దండ్రి గుండెలు బాదుకుంటూ వచ్చారు.

"ఏమే! నీకేం పోయే కాలమే- లక్షణంగా పెళ్ళి చేస్తామంటే వద్దని ఇలాంటి చాటు వ్యవహారాలు చేసి పిల్లాడిని కంటావా? అంటూ కారాలు మిరియాలు నూరసాగారు వస్తూనే.

"ఆగండి- మీ మాటలేనా నా మాటలు వింటారా?" అంది తీవ్రంగా పిల్లాడిని ఉయ్యాల్లోవేస్తూ.

"ఏమిటో చెప్పు." అంది విసుగ్గా విశాలాక్షి. పిల్లాడినే తీక్షణంగా చూస్తూ.

"మీ సాంప్రదాయాలు పద్ధతులు అంటే నాకు మంట- బయటకి వెళ్ళిన మగాడు యాక్సిడెంట్ అవకుండా తిరిగి సవ్యంగా యింటికి వస్తాడో రాడో నమ్మకంలేని ఈ రోజుల్లో ఒక మగాడిని పెళ్ళాడి అతగాడు ఖర్మంజాలక పోయాడంటే మీ సాంప్రదాయ పద్ధతుల్లో జరిపే చిత్రవధ నేను పడలేను. పడను. ఒక ఆడదాని కుంకుమ చెరపడం కోసం ఎంతమంది ఆడవాళ్ళు ఆ నాడు పోగయ్యారో నాకు సుభద్ర పెన్నితోనే తెలిసిపోయింది. అందులో

### ఆమె....!

నాడు –
కన్నె పిల్లగా
కలలు కనేటప్పుడు
కట్నం అడిగిన వారి మీద
కస్సు బుస్సు లాడేది.....
నేడు –
కన్న తల్లిగా
కన్న కొడుక్కి
కట్నం యివ్వమని
కచ్చితంగా అడుగుతోంది....!

–కైపు ఆదిశేషారెడ్డి

ఏ ఒక్కరూ ఆమెగాని ఆమె పిల్లలుగాని ఏమయ్యారో పట్టించుకోలేదు. గ్రుక్కెడు గంజిపోయలేదు. పక్క వాటావాళ్ళు కడుపులో కాళ్ళు పెట్టుకొని పడుకుంటే ఇవతల వాళ్ళు పంచభక్ష్య పరమాన్నాలతో విందులు చేసుకుంటూ ఆనందంగా గడుపుతూ కేరింతలు కొడతారేగాని "పాపం వాళ్ళింట్లో పిల్లలు తిన్నారో లేదో." అని కనీసపు ఆలోచనకూడా రాని సమాజం మనది.

ఈ సమాజాన్ని ఏ యువతరం మార్చలేదు ఇంతట్లో.

వివాహంలో ముఖ్యోద్దేశం సంతానం- లేవలేనినాడు కాలు చెయ్యి అవుతారనే ప్రతివాళ్ళు సంతానం కావాలని కోరుకుంటారు- అందుకే నేను ఈ బాబుని కన్నాను- ఎలాగంటావా వీడు టెస్ట్‌ట్యూబ్ బేబీ- వీడి తండ్రెవరో నాకు తెలియదు- నాకు కావలసింది మాతృత్వం- జీవితాంతం ఇలా పూలు- కాటుక గాజులుతో కళకళ లాడటం- అందుకే నాకీ పద్ధతి నా భావాలకు నా కోరికలకు అనుగుణ్యంగా తోచింది కన్నాను - అంతే- మీరేం గొంతు చించుకోనక్కర్లేదు." పెద్ద ఉపన్యాసమే ఇచ్చింది వినత తన మనస్సువిప్పి చెబుతూ - ఆ మాటవిని తెల్ల ముఖంవేశారు తల్లీదండ్రీ. "మంచినట్లే వుంది తెలివి- ఎవరో అన్యాయమ్మగా చచ్చాడని అంతా అలా చస్తారా! అంతా దౌర్భాగ్య రాళ్లవుతారా?" తీక్షణంగా అడిగింది తల్లి.

"నా అదృష్టం దురదృష్టం నువ్వేం చూసివచ్చావమ్మా. దౌర్భాగ్యరాళ్లల్లో ఒకత్తెని అయితే, అందుకే ఈనాటి అభివృద్ధి చెందిన సైన్సుకు నేను అభినందనలు తెలుపుతున్నాను."

"అమ్మో రిస్కావు- సైన్సువల్ల పిల్లాడిని కన్నానంటే అక్కడ అందరూ నమ్మద్దూ మాలాగే"

"నమ్మకపోతే చావనీ- నాకేం- చక్కగా గ్యాస్ పొయ్యిలు. కుక్కర్లు- వగైరా అధునాతన సామగ్రి అంతా మీరు వాడుకోవడంలేదూ! అవన్నీ సైన్సువల్లేగా వచ్చింది? పాతపద్ధతి ప్రకారం వండాలంటే పొయ్యితో తలపడుతూ కూర్చోవాలి. ఏది అలా వుంటున్నారా? మీ యిష్టమైనవి మీరలా వుపయోగించుకుంటున్నారో- నా కిష్టమైంది నేను



ఉపయోగించుకుంటున్నా- ఒకరు నవ్వితే ఎవరికి కావాలి- ఒకరు ఏడిస్తే ఎవరికి కావాలి.! అంది ఏకిపారేస్తూ వినత- "ఇది ముందునించి మొండిదే! మూర్ఖత్వ అనుకుంటూ తిరుగు బండిలో వెళ్ళిపోయారు తల్లీదండ్రి. □